www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 25 నవంబర్ 2025

పాఠశాలలో డిఇఓ తనిఖీలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలోని వుయ్యూరి వారి మెరక జడ్పి ఉన్నత పాఠశాలతోపాటు, మోడల్ ప్రైమరీ పాఠశాలను డిఇఓ డాక్టర్ సలీం భాష సోమవారం తనిఖీలు నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించి, పాఠశాల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. 1 తరగతి నుంచి 5వ తరగతి వరకూ మరియు ఉన్నత పాఠశాలలోని అన్నితరగతులను తనిఖీ చేసి, హెచ్ఎంకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు డి.కిషోర్‌కుమార్, యం.వెంకటేశ్వరరావు, హెచ్ఎం జగదీప్, వరలక్ష్మి, జాన్ డేవిడ్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఓ

అంగన్‌వాడీ కేంద్రాలకు ఎసరు

- -ఫౌండేషన్ స్కూల్లో విలీనానికి అడుగులు
- - పైలెట్ ప్రాజెక్టుగా పి.గన్నవరంలో సర్వే
- -ఆ మండలంలో 11 కేంద్రాలు విలీనం
- - పరిశీలనకు రానున్నఎన్‌సిఆర్‌టి బృందం

ప్రజాశక్తి - రాజోలు

జిల్లాలో పలు అంగన్‌వాడీ కేంద్రాలను మూసి వేసే దిశగా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్లోనే శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ పేరిట ప్రాథమిక పాఠశాలల్లో నడుస్తున్న అంగన్‌వాడీలను విలీనం చేయగా, రానున్న సంవత్సరంలో మరిన్ని అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేసేందుకు సర్వేలు జరుగుతున్నాయి. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా పి.గన్నవరం మండలాన్ని ఎంపిక చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఫౌండేషన్ స్కూల్స్ ఎంత దూరంలో ఉన్నాయి? ఏయే పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? అక్కడ ఉపాధ్యాయుల సంఖ్య తదితర అంశాలను అక్కడి సిడిపిఓ, ఎంఇఓలు పరిశీలిస్తున్నారు. త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారు.

20 మంది దాటితేనే..!

జిల్లాలో 7 అంగన్‌వాడీ ప్రాజెక్టుల పరిధిలో మెయిన్ అండ్ మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 1726 ఉన్నాయి. వీటిలో 6 ఏళ్లలోపు చిన్నారులు 86,296 మంది ఉండగా, బాలింతలు, గర్భిణులు15,743 మంది ఉన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాలు ప్రకారం 20 మంది విద్యార్థులకు పైబడి ఫౌండేషన్ పాఠశాలల్లో ఉంటే అక్కడ ఒక ఎస్‌జిటి ఉపాధ్యాయుడుతో పాటు అంగన్‌వాడీ టీచర్ ఉంటుంది. అంతకంటే తక్కువ ఉంటే ఎస్‌జిటి ఉపాధ్యాయుడు మాత్రమే ఉంటారు. 10 కంటే తక్కువ విద్యార్థులు ఉంటే కేవలం అంగన్‌వాడీ టీచర్ మాత్రమే ఉంటారు. ఈ లెక్కన చాలా చోట్ల ఎస్‌జిటి స్థాయి ఉపాధ్యాయులు మిగులుగా ఉండే పరిస్థితి నెలకొంటుంది. మరికొన్నిచోట్ల అంగన్‌వాడీ టీచర్లను తొలగించాల్సి ఉంటుంది.

తొలి దశ బడి ప్రాంగణంలోవి...

తొలి దశలో సర్కార్ ప్రాథమిక పాఠశాలల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేయాలని నిర్ణయించింది. రెండో దశలో మిగిలిన వాటిని విలీనం చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనిపై అధ్యయనం చేసేందుకు త్వరలోనే నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) బృందం జిల్లాలో పర్యటించనుంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేళ్ల లోపు పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పలు రకాల సేవలు అందుతున్నాయి. ఈ క్రమంలో అంగన్‌వాడీలను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేస్తే ఈ సేవలు అన్ని బంద్ కానున్నాయి. ముఖ్యంగా పోషకాహారం పంపిణీ, ప్రీస్కూల్ విద్య, ఆరోగ్యవిద్య తదితర సేవలన్నీ ఇప్పటి వరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్నాయి. ఈ కేంద్రాలను పాఠశాలల్లో విలీనం చేస్తే ఆయా సేవలన్నీ అందే పరిస్థితి ఉండదు. ప్రభుత్వం తక్షణం విలీన ప్రక్రియ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతామని సిఐటియు నేతలు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేకత..!

కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విలీన ప్రతిపాదన విరమించుకోవాలని పలు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రమే ప్రీ స్కూల్ పెడితే పిల్లల హాజరు పెరిగి అవి బలోపేతం అవుతాయన్న సూచన వినిపిస్తోంది. అలా కాదని ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేయాలనుకోవడం దారుణమన్న భావన వెల్లువెత్తుతోంది. ఇప్పటికే పలు వ్యవస్థలను నిర్వీర్య అయ్యాయి. ఇలా ప్రతి వ్యవస్థలోనూ తన ముద్ర వేసుకునేందుకు పాకులాడుతోందే తప్ప.. ప్రజాహితానికి పాల్పడటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సెంటర్ల విలీనం ఆపాలి

అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల్లో విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరికాదు. మూడేళ్ల లోపు చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఉంచాలి. ఇప్పటికే అనేక రకాల యాప్‌లతో అంగన్‌వాడీ కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తున్నారు. స్మార్ట్ ఫోన్లు పనిచేయక అనేక అవస్థలు పడుతున్నారు. ప్రీ స్కూల్ పిల్లలతో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం ఆపాలి.

-కె.కృష్ణవేణి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, అంగన్‌వాడీ యూనియన్

అమలాపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

26న రాజ్యాంగ దినోత్సవ సభ

ప్రజాశక్తి - అమలాపురం, రామచంద్రపురం

ఈ నెల 26న అమలాపురంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించే భారత రాజ్యాంగ దినోత్సవ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు దడాల సుబ్బారావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 26 అమలాపురంలో రాజ్యాంగ దినోత్సవానికి సిపిఎం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ ప్రతి మనిషికీ ఒకే విలువ అన్న భావన ఆధారంగా రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. రాజ్యాంగంలో ప్రజాస్వామ్య విలువలు, హక్కులు, సాంఘిక న్యాయం, సమత వంటి విలువలను పొందుపరిచారని అన్నారు. అప్పటి జనసంఘ్ నుంచి హిందూత్వ ప్రాతిపదికన మతరాజ్యంగా ఏర్పడాలనే డిమాండ్ వచ్చినప్పటికీ అప్పటికే సమాజంలో బలంగా ఉన్న సమానత్వ ఆకాంక్ష వలన ఒక సంక్షేమరాజ్యంగా, ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యంగా ఎదగాలని మనం నిర్ణయించుకొన్నామని అన్నారు. అందుకు తగినట్లుగానే ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలతో మన రాజ్యాంగాన్ని అంబేద్కర్ పొందుపరిచారని అన్నారు. చట్టాలు, పరిపాలనా విధానాల రూపకల్పన జరగాలని కోరుకొన్నామని అన్నారు. ప్రజాస్వామ్య పాలనావ్యవస్థ, రాజ్యాంగానికి ఉండే ఫెడరల్, లౌకిక స్వభావం, సంక్షేమరాజ్యాన్ని నిర్మించాలని రాజ్యాంగం ఆదేశించిందన్నారు. చట్టసభలకూ, కార్యనిర్వాహక శాఖకూ, న్యాయవ్యవస్థకూ మధ్య అధికార విభజన ఉందన్నారు. దేశ సమగ్రత, సమైక్యత సార్వభౌమత్వాలు, ప్రాథమిక హక్కులు పౌరులకు కల్పించారని అన్నారు. అయితే నేడు బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ లౌకిక విలువలను నాశనం చేసేలా రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనతో పనిచేస్తుందని అన్నారు. దీనిని మేధావులు, ప్రజాతంత్రవాదులు ఖండించాలని అన్నారు. 26న అమలాపురంలో జరిగే రాజ్యాంగ దినోత్సవ సభలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, ఎన్.బలరాం, తదితరులు పాల్గొన్నారు. అలాగే రామచంద్రపురం మండలం. వెంకటాయపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు బి.సిద్ధూ, గుబ్బల శ్రీనివాస్ మాట్లాడతుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని అన్నారు. అమలాపురంలో ఈ నెల 26న నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్స సభను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంటపల్లి భీమశంకరం, వెంటపల్లి రామకృష్ణ, చల్లపూడి పట్టాభిరామయ్య, చింత రాజారెడ్డి, కె. నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక జడ్పి ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు హిందీ ఉపాధ్యాయులు వేదరాజు లక్ష్మణరాజు ఎంతో ఔదార్యంతో తన సొంత నిధులతో మెటీరియల్‌ను సోమవారం అందజేశారు. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ ఉపకార వేతనం కోసం నిర్వహించే పరీక్షకు సిద్ధమవుతున్న 20 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చుతో ఈ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను హెచ్ఎం వి.శ్రీనివాస్, ఎస్ఎంసి ఛైర్మన్ కొప్పిశెట్టి సతీష్, తదితరులు, అభినందించారు. అలాగే వెదురుమూడి ప్రాథమిక పాఠశాలలో నవోదయ పరీక్షకు సిద్ధమౌతున్న 10 మంది విద్యార్థులకు ఆయన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయులు

మున్సిపల్ మాజీ ఛైర్మన్ ప్రకాష్ మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ సోమవారం మృతి చెందారు. ఆయన పార్థివదేహాన్ని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపి హరీష్ మాధూర్, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్‌గా పట్టణ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సేవా తత్పరుడిగా ప్రజల మనసుల్లో ఆయనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

నివాళులర్పిస్తున్న ఎంపి హరీష్ మాధూర్(ఇన్‌సెట్‌లో ఎక్స్ ఛైర్మన్)

లేబర్ కోడ్స్ అమలును రద్దు చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలును తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన కేంద్ర కార్మిక సంఘాలు, ఇతర ప్రజాసంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులు కె.సత్తిబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలులోకి తెస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని, కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంబానీ, ఆదాని వంటి కార్పొరేట్లకు అనుకూలమైన రీతిలో నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని దుయ్యబట్టారు. లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనీ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉపాధి హామీ పథకానికి 200 రోజులు పనులు కల్పించి, రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు దైవకృప, నాయకులు భువనేశ్వరి, బేవరేజ్ హమాలి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

బాలికల రక్షణకు చర్యలు తప్పనిసరి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మహిళలపై హింసను అరికట్టాలని, బాలికల రక్షణకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు దైవకృప అన్నారు. సోమవారం మండలంలోని జనిపెల్ల హైస్కూల్‌లో ఐద్వా ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై హింస పెరుగుతుందని, దీన్ని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చెందారు. బాలికల రక్షణకు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు బి.భువనేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న దైవకృప

పాఠశాలలను పరిశీలించిన డైట్ లెక్చరర్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి ప్రాథమిక ఫౌండేషన్ పాఠశాల డైట్ లెక్చరర్ ఎల్.చూడామణి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గుణాత్మక విద్యకు ప్రత్యేకంగా రూపొందించిన జిఎఫ్ఎల్ఎన్ పరీక్ష విధానాన్ని పరిశీలించారు అనంతరం ఒకటి, రెండు తరగతులు విద్యార్థులు గార్డెన్‌లో సేంద్రియ ఎరువులతో పెంచుతున్న కూరగాయల మొక్కలను పరిశీలించి చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రకృతితో అనుసంధానం చేస్తూ విలువలతో కూడిన విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు శ్యామ్‌కుమార్‌ను ఆమె అభినందించారు. అనంతరం డైట్ విద్యార్థి నరుకుల జ్ఞానశ్రీ నీలవేణి పాల్గొని విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రజలు మంత్రి సుభాష్‌కు అర్జీలు అందజేశారు. అర్జీలను పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తాను అందుబాటులో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి సుభాష్

పారదర్శకతతో అర్జీలకు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను పారదర్శకతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి సుమారు 200 అర్జీలను అధికారులతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో పూర్తిగా విచారించి తగు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పారదర్శకంగా అర్జీల పరిష్కార ప్రక్రియలను నిర్వహించాలని ఆదేశించారు. అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీదారులతో ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను వెబ్ ద్వారా ఆన్‌లైన్లో స్వీకరించి వచ్చిన తర్వాత సంబంధిత శాఖలకు పంపబడతాయన్నారు. పరిష్కారం తర్వాత పౌరులకు ఫిర్యాదు స్టేటస్ సమాచారం ఇస్తారన్నారు. ప్రతి సోమవారం ప్రజల ఫిర్యాదులను పై అధికారు లకు ప్రత్యక్షంగా తెలపవచ్చన్నారు. పౌరులు తమ ఫిర్యాదుల స్థితి గతులను 1100 ఫోన్ చేసి తెలుసుకునే అవకాశం ఉందన్నారు అధికారుల పనితీరును మెరుగుపరచడానికి, పారదర్శకతను పెంచడానికి స్టేటస్ ట్రాకింగ్ హెల్ప్ లైన్, వెబ్,యాప్, విభిన్న మార్గాల్లో ఫిర్యాదు చేసుకునేలా పౌరులకు సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ వేదిక ప్రజలకు నేరుగా ప్రభుత్వ అధికారులతో సంభాషించు కునే మార్గాన్ని అందిస్తోందని, అదే సమయంలో అధికారుల పనితీరు పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. తద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.మాధవి, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, డిఎల్‌డిఓ రాజేశ్వరరావు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని బడుగువానిలంకలో ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవసరమైన ప్రజలకు కళ్లజోళ్లు అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్, ఎజిపి బూసి విద్యప్రసన్న నేతృత్వంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు, సత్యం స్టడీ సర్కిల్ అధినేత బూసి విద్యాసాగర్ పాల్గొని ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. గతంలో నిర్వహించిన కంటి పరీక్షలలో దృష్టి లోపాలున్న సుమారు 73 మంది రోగులకు కళ్ళజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ విద్య ప్రసన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు చేరేలా చేయడం ట్రస్ట్ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఈదల నల్లబాబు, వడ్డి దొరయ్యనాయుడు, బోడపాటి మారుతి, పాలూరి గోవిందు, గట్టి సుబ్రహ్మణ్యం, ముప్పిరి వెర్రియ్య, దిడ్డి రాము, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు అందజేస్తున్న నిర్వాహకులు

అన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు దాతలు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. సోమవారం ఆలమూరు గ్రామానికి చెందిన దాతలు వేత్స రవికుమార్, వేత్స శ్రీరామకృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ డిసి నల్లం సూర్యచక్రధరరావుకు రూ.1 లక్ష 116 విరాళాన్ని అందజేశారు. తీర్థ ప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని దాతలకు డిసి అందజేశారు.

సెప్టిక్ ట్యాంక్ వాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సఫాయి కర్మచార వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకం ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలకు రాయితీపై అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఓ బికెఎస్-ఎస్. వెంకట్‌రామన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు గల అభ్యర్థులు నేరుగా కాకినాడలో ప్రగతి భవనంలో జిల్లా కార్పొరేషన్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీ లోపు స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

కార్టూ'నిజం'



ఫెన్సింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలోని మోరి గ్రామంలోని జడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో 69వ ఎపి అంతర్ జిల్లాల ఫెన్సింగ్ టోర్నమెంట్ (ఎస్‌జిఎఫ్ అండర్ 17) సోమవారం ప్రారంభమైంది. ఈ పోటీలను ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడ ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసానికి ప్రతీగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు రాజోలు నియోజకవర్గం వేదికగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆధునిక ఒలింపిక్స్‌లో 1896 నుంచి నిర్విరామంగా కొనసాగుతున్న క్రీడ ఫెన్సింగ్ అని అన్నారు. అత్యంత పురాతనమైన క్రీడ అని డిఇఓ, జిల్లా పాఠశాల క్రీడా సమైక్య అధ్యక్షులు షేక్ సలీం భాషా అన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రభుత్వం క్రీడలో తగిన విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి నెలకొల్పాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుంచి 312 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటున్నారని, జిల్లాకు 12 మంది బాలురు, 12 మంది బాలికలు చొప్పున 24 మంది వ్యక్తిగతంగా, గ్రూపు పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఫాయిల్, షాబర్, ఇపి విభాగాల్లో విజేతలుగా మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన 24 మందిని ఎంపిక డిసెంబర్ 28, 29, 30వ తేదీలలో మహారాష్ట్రలో జరగబోయే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక చేయనున్నారని క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ కడలి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్, జడ్పి హైస్కూల్ హెచ్ఎం ఎస్.శ్రీధర్‌కృష్ణ, ఎంపిపి వీరమల్లిబాబు, మల్కిపురం జడ్పిటిసి బల్ల ప్రసన్నకుమారి, ఎంఇఓలు డి.కిషోర్‌కుమార్, ఎం.వెంకటేశ్వరరావు స్థానిక నాయకులు బర్రె శ్రీను, గుబ్బల ఫణి, గుండుబోగుల పెదకాపు పాల్గొన్నారు.

పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

ఛారిష్మాను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ భరత్, ఇతరులు

బాస్కెట్‌బాల్ పోటీలకు రుత్వి ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) నిర్వహిస్తున్న జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు నిమ్మకాయల ఛారిష్మాసాయిరుత్వి ఎంపికయింది. స్థానిక వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఛారిష్మా రాష్ట్ర బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. ఇటీవల ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన అంతర జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది. వచ్చే నెల మొదటివారంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీలలో ఆమె పాల్గొననుంది. జాతీయ పోటీలకు ఎంపికైన ఛారిష్మాను సోమవారం వాగ్దేవి స్కూల్‌లో డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపల్ శిష్టి శ్రీరామచంద్రపురం, హెచ్ఎం పిచ్చిక సుబ్రహ్మణ్యం, పిఇటి రాజేష్ అభినందించారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. ఆదివారం జాతీయ రహదారి టోల్గేట్ సమీపంలో వై.జంక్షన్ వద్ద ఆర్టిసి బస్సు బైకును ఢీకొన్న సంఘటనలో బైక నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా వెనక కూర్చున్న పిఠాపురం మండలం జగ్గయ్య చెరువుకు చెందిన గంధం శ్రీను (40)ను కాకినాడ జిజిహెచ్కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సోమవారం స్థానిక రేవులో ఎస్ఐ ఎస్.రాము వాహన తనిఖీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న ఇద్దరిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

డిప్యూటీ సిఎం పర్యటనకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి - అమలాపురం

ఈ నెల 26న కేసనపల్లి, శివకోడులో పర్యటించనున్న ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ పర్యటనకు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిఎం జిల్లా పర్యటనకు తొలిసారిగా వస్తున్నందున అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఎటు వంటి తొక్కిసలాటకు, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని అన్నారు. హెలిప్యాడ్ వద్ద రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని, పరిమితంగా ప్రజలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శంకరగుప్తం మెయిన్ డ్రెయినేజీ మూలంగా దెబ్బతిన్న కొబ్బరి తోటలు, డ్రెయినేజీ పూడుకుపోవడం, కొబ్బరి తోటలు ఎందుకు చనిపోతున్నాయో, కాలువ చరిత్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించాలని అన్నారు. తాగునీటి కలుషితం కాకుండా జల జీవన్ మిషన్ ద్వారా చేపట్టాల్సిన చర్యలపై నివేదికను రూపకల్పన చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఒలు పి.శ్రీకర్, దేవరకొండ అఖిల, డ్రెయినేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎంవివి.కిషోర్, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి.ప్రసాద్రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ బి.రాము, జల వనరుల శాఖ ఇఇ శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ శంకర్రావు, ఉద్యాన వన శాఖ జిల్లా అధికారి బివి.రమణ పాల్గొన్నారు.

యాంటీబయోటిక్ మందుల వాడకం ప్రమాదకరం

ప్రజాశక్తి - అమలాపురం

వైద్యుని సలహా లేకుండా యాంటీ బయోటిక్ మందులు వాడటం ప్రమాదకరమని కిమ్స్ డీన్ డాక్టర్ ఆనంద్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు కిమ్స్ హాస్పిటల్లో ఈ నెల 18 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు 'యాంటీబయోటిక్ మందుల వాడకంపై అవగాహనా వారోత్సవాలు' జరుగుతున్నాయి. సోమవారం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యాంటిబయోటిక్ మందులు అనారోగ్య పరిస్థితులలో కొన్ని ప్రత్యేక బాక్టీరియాల నిర్మూలనకు, తద్వారా వ్యాధి నివారణకు నియమిత పద్ధతిలో ఉపయోగిస్తారని అన్నారు. కానీ ఇటీవల కాలంలో డాక్టర్ సలహా లేకుండా ప్రజలు నేరుగా మందుల షాపులో యాంటిబయోటిక్ మందులను కొని వాడడం జరుగుతోందన్నారు. దీని వలన వారి శరీరం యాంటీబయోటిక్ మందుకు స్పందించడం ఆగిపోయి భవిష్యత్తులో అనారోగ్యం వచ్చినప్పుడు మందులు పనిచేయక చికిత్స అసాధ్య మయ్యే పరిస్థితి ఎదురౌతుందని' అన్నారు. కిమ్స్ మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్.పద్మజ మాట్లాడుతూ డాక్టర్ సలహా లేకుండా యాంటీ బయోటిక్ మందులు వాడడం, డాక్టర్ చెప్పినన్ని రోజులు పూర్తి డోస్ వాడకుండా, తక్కువ లేదా ఎక్కువ రోజులు వాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుబ్బారావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ హరికిరణ్వర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రేణు వసంత్ సులాఖే, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ సలాం, డాక్టర్ వరద, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శరణ్య, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పురోహితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పేద పురోహితునికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. పట్టణానికి చెందిన నంది గామ సూర్యనారాయణమూర్తి స్థానిక శివాలయంలో పూజారిగా పని చేస్తున్నారు. ఆ శివాలయానికి దర్శనం నిమిత్తం వెళ్లిన మంత్రి సుభాష్ ఆ పురోహితుని ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని తక్షణ సాయంగా రూ.10 వేలు చెక్కును అందించారు. మంత్రి సుభాష్ ఔదార్యానికి పురోహితుడు కృతజ్ఞతలు తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం స్వామి వివేకానంద యోగా ఆశ్రమం ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు సోమవారం 500 దుప్పట్లను దాతల సహకారంతో అందజేసినట్లు యోగా గురువు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. నిత్యం రక్తదానం కార్యక్రమంలో కాకినాడ జిజిహెచ్లో సామర్లకోటకి చెందిన బాధితురాలు పల్లి సుధారాణికి రక్తాన్ని నిమ్మకాయల శ్రీనివాస్నాయుడు, కట్టా దుర్గారావు అందజేశారని అన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరుబాట

ప్రజాశక్తి - అమలాపురం

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఉద్యోగుల దశల వారి పోరాట దీక్షలో భాగంగా సోమవారం సుమారు 350 మంది ఉద్యోగులు సామూహిక సెలవు ప్రకటించి కలెక్టరేట్ వద్ద పోరుబాట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు ఐనుకుల్ల రఘుబాబు పాల్గొని ఉద్యోగుల నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు 22 రోజుల నిరవధిక నిరసన చేపట్టారని గుర్తు చేశారు. ఉద్యోగుల డిమాండ్లను త్వరలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో వెట్టిచాకిరికి గురై చాలీచాలని వేతనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులకు నాడు

కలెక్టర్కు సమస్యను వివరిస్తున్న మాజీ ఎంఎల్సి ఐవి, ఉద్యోగులు

ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని, హెచ్ఆర్ పాలసీ ప్రకటిస్తామని, పిఎబి ప్రకారం వేతనాలు పెంచుతామని భరోసా ఇచ్చారని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చుటలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణం క్రమబద్ధీకరించాలని కోరారు. అనంతరం కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్, ఎస్టియు, ఫ్యాప్టో మద్దతు తెలిపాయి. న్యాయపరమైన డిమాండ్లు తక్షణం పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఏసి అధ్యక్షులు సిహెచ్.వెంకన్నబాబు, సెక్రటరీ టి.శ్రీనివాస్, ట్రెజరర్ వి.వి.రమణ, సూరాపిరెడ్డి గంగాధర్రావు, సిఆర్ఎంటి యూనియన్ అధ్యక్షులు నామాల వెంకటేశ్వరరావు, మెండ శ్రీనుబాబు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, ఎస్కె.రెహమాన్ జాన్బాబు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా 'చిన కొత్తలంక'

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలో చిన కొత్తలంక గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దినట్లు సర్పంచ్ సర్పంచ్ పోతాబత్తుల ఉమారాణి అన్నారు. సోమవారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో సుమారు రూ.2.65 కోట్ల వ్యయంతో గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని తెలిపారు. గ్రామంలోని పలు వార్డులలో రూ.15 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మించామని, రూ.9 లక్షల వ్యయంతో సచివాలయం రోడ్డును ఆధునికీకరించామని తెలిపారు. రూ.80 లక్షల వ్యయంతో అంబేద్కర్ విగ్రహ రోడ్డును ఆధునికీకరించామని, దశబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని గురువు రోడ్డును రూ.8 లక్షలతో నిర్మించినట్లు చెప్పారు. జల జీవన్ మిషన్ పతకంలో పైపులైను పనులు పూర్తి చేసి, 350 కుటుంబాలకు ఇంటింటికి కుళాయి కనెక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే రూ. 48 లక్షల వ్యయంతో సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేయడమే కాకుండా సచివాలయానికి 20 సెంట్ల స్థలాన్ని సొంతంగా దానం చేసినట్లు తెలిపారు. రూ.30 లక్షల వ్యయంతో వెల్నెస్ సెంటర్ను నిర్మించామన్నారు. మండల పరిషత్ నిధుల రూ.5 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో 6 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్య లేకుండా గ్రామాన్ని తీర్చిదిద్దినట్లు చెప్పారు. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించినట్లు చెప్పారు. గ్రామాభివృద్ధికి అవసరమైన రూ.42.66 లక్షల వ్యయంతో 6 సిసి రోడ్ల నిర్మించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు రూపొందించామని వివరించారు. ఐదేళ్ల కాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన కృషి ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు.

'రైతన్నా మీకోసం' ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం జిల్లాలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభం అయింది. ఆయా కార్యక్రమాల్లో ఎంఎల్ఎలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రామచంద్రపురం కె.గంగవరం మండలంలోని 22 రైతు సేవ కేంద్రాలలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కె.గంగవరంలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లూరి దొరబాబు, కొరిపేల్ల సుబ్బారావు కూటమి నాయకులు వివిఎ

మామిడికుదురులో కరపత్రాలను ఇస్తున్న అధికారులు

నవ్యసుధా, చంద్రశేఖర్ రైతులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మండలంలోని భీమనపల్లి పిఏసిఎస్ వద్ద 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు ఆకేటి శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు జంపన లక్ష్మీపతిరాజు, గంధం ఆదివిష్ణు, పాటి రామకృష్ణ, కోలపల్లి ఈశ్వర భగవానులు, ముత్యాల పల్లంరాజు, రాయుడు వెంకటేశ్వరరావు, సొసైటీ సిఇఒ పి.దుర్గాప్రసాద్, అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. **మామిడికుదురు** మండలంలోని 14 రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్వివి.సత్యనారాయణ ఆధ్వర్యంలో మామిడికుదురులో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ సునీల్కుమార్, ఎంపిడిఒ జి.భవాని పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఆర్.శివరామకృష్ణ, విఎఎలు, విఆర్ఒలు, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **ఆలమూరు** మండలంలోని పెనికేరులో రైతన్నా మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో

ఉప్పలగుప్తంలో సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద

వ్యవసాయ శాఖ ఎఒ బి.మీనా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మేకా రాంబాబు, రైతులు పాల్గొన్నారు. **రావులపాలెం** మండలంలోని ముమ్మిడివరప్పాడులో రైతన్నా మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడి రామారావు, ఎంపిడిఒ సిహెచ్.సుబ్రహ్మణ్యం, వ్యవసాయ అధికారి ఎస్. లావణ్య, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. సురేష్ బాబు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, పెచ్చేటి చిన్నారావు, మాసాబత్తుల ఆనందరావు, పాల్గొన్నారు.

పశుసంపద అభివృద్ధికి కార్యాచరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

పశు సంపద అభివృద్ధికి కార్యాచరణను రూపొందించాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు. సోమవారం స్థానిక పిఎసిఎస్ వద్ద పశు దాణా విక్రయాలు, క్యాష్ కౌంటర్, కంప్యూటర్ డెస్క్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయానికి చెందిన 15 రకాల విత్తనాల కిట్లను రైతులకు పంపిణీ చేశారు. పిఎసిఎస్ ఛైర్మన్

విత్తనాలు అందజేస్తున్న ఛైర్మన్ శ్రీనివాస్

ఈలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పశు పోషకులకు తక్కువ ధరకు అందించే దాణాను వినియోగించుకుని పాల ఉత్పత్తులు పెంపుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు జాలెం శ్రీనివాస రాజా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జె.వెంకట్రావు, తహశీల్దార్ పి.సునీల్కుమార్, ఎంపిడిఒ గెద్దాడ భవాని, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, నాయకులు బోనం బాబు, మొల్లేటి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు అప్పన వీరబాబు, సొసైటీ సిఇఒ అడబాల పెద్దిరాజు, రైతులు పాల్గొన్నారు.

'మాజీ మంత్రివి మతిస్థిమితం లేని వ్యాఖ్యలు'

ప్రజాశక్తి - రామచంద్రపురం

మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణవి మతిస్థిమితం లేకుండా వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

మాట్లాడారు. మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ బిసి సంక్షేమ శాఖ మంత్రిగా ఉండగా తీసుకొచ్చిన మెమోలో 'గౌడ' అని రాసి 'శెట్టిబలిజ'ను ఉపకులంగా చూపారన్నారు. తన హయాంలో జరిగినా నేడు నాకు తెలియదు అని చెప్పడం సిగ్గు చేటన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో గీత ఉప కులాలకు ఏం చేశారో చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. శెట్టిబలిజ, గౌడ, శ్రీసేన, యాత, ఈడిగ కులాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జోగి రమేష్ ఇచ్చిన రిఫరెన్స్తో 2023లో ఈ మెమో విడుదల చేశారని, దానివల్ల వచ్చిన సమస్యను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నేడు సరి చేశామన్నారు. వైసిపి పాలనలో చెల్లుబోయిన సాష్టాంగ నమస్కారాలతోనే పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. దీనివల్ల జాతి మనోభావాలు దెబ్బతిన్నాయని, దీనికి మీరు జాతికి క్షమాపణ చెప్పారా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వ హయాంలో జాతి మనోభావాలు దెబ్బ తినకుండా చేసామన్నారు. ఖాళీగా కూర్చుని చర్చకు సిద్ధమా అంటూ పదే పదే అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. మీ పనితీరు సరిగా లేదనే ఇతర నియోజకవర్గానికి స్థానిక ప్రజలు తరిమికొట్టారని గుర్తుంచుకోవాలన్నారు. కులాల మనోభావాలతో ఆడుకున్నది నువ్వే.. జాతికి క్షమాపణ చెప్పాల్సింది నువ్వే అని మండిపడ్డారు.

అధిక రుసుం వసూళ్లపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో నకళ్ళకు అధిక రుసుం వసూళ్లు చేస్తున్నారంటూ భాధితుడు బి.వెంకటేశ్వరరావు సోమవారం పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ నకళ్ళకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా అధికంగా వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తున్న వారికి నకళ్ళు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధిక వసూళ్లను అరికట్టాలని బాధితుడు కోరాడు.

దాతను సత్కరిస్తున్న గిరిజాల బాబు

దాత సత్తిపండుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

లక్షలాది రూపాయలు వ్యయంతో కాటన్ దొర విగ్రహాన్ని నెలకొల్పి తల్లిదండ్రుల సంకల్పాన్ని నెరవేర్చిన దొడ్డా సత్తిపండుని బాధ్యతా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు ఘనంగా సత్కరించారు. సోమవారం మండలంలోని సంధిపూడికి చెందిన దొండా వెంకయ్యకు కాటన్ విగ్రహాన్ని నెలకొల్పాలనే కోరిక ఉంది. అది తీరకుండానే ఆయన మృతి చెందారు. దీంతో ఆయన కుమారుడు సత్తిపండు డబ్బులు కూడబెట్టి సుమారు రూ.5 లక్షల వ్యయంతో గ్రామంలో కాటన్ దొర విగ్రహాన్ని, దానికి ఆనుకొని రైతులు సేదతీరే వేదికను మూడు సెంట్లు స్థలంలో నిర్మించారు. తల్లిదండ్రులు వెంకయ్య, భూలోకమ్మ జ్ఞాపకార్థం దీనిని నిర్మించారు. ఈ నేపథ్యంలోనే గిరజాల బాబు తమ బాధ్యతా సేవా సంస్థ సభ్యుల నేతృత్వంలో సందిపూడిని సందర్శించి సత్తిపండును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాసరావు, సర్పంచ్ తోట భవాని, వెంకటేశ్వరరావు, అంగర కొండ, దొడ్డా పట్టాభి, దొడ్డా బుజ్జి, పున్నమిరాజు వీర్రాజు, కొక్కిరాల వెంకటేశ్వరరావు, మహేష్ పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇటీవల అకాల మరణం చెందిన ఇద్దరు కార్యకర్తల కుటుంబాలకు టిడిపి కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ.5 లక్షల చొప్పున బాండ్లను మంత్రి సుభాష్ చేతులమీదుగా సోమవారం అందజేశారు. మండలంలోని నక్కా వెంకటేష్, ఉజూరి శంకర్రావు టిడిపి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి టిడిపి రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించింది. ఈ నేపథ్యంలోనే వారు మృతి చెందడంతో వచ్చిన బీమా సొమ్మును బాధిత కుటుంబాలకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లోకేష్ తీసుకున్న చొరవతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు వాసంశెట్టి సత్యం, ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త మొల్లేటి చక్రపాణి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మలికిపురం మండలం చింతలమోరి బీచ్లో గల్లంతైన తెన్నేటి మహిమ రాజు(14) కుటుంబాన్ని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర స్నానానికి వెళ్లి దురదృష్టవశాత్తు గల్లంతవడం బాధాకరమని అన్నారు. కన్నీరు మున్నీరవుతున్న తండ్రిని ఆయన ఓదార్చరు. ఈ పరామర్శలో తెన్నేటి నగేష్, ఉప్పాటి రాజేష్, ఉండ్రాజువరపు బాబురావు, తెన్నేటి రాజు, ఏసుబాబు పాల్గొన్నారు.

డిఎంకు డస్ట్బిన్లు అందిస్తున్న దాతలు

డస్ట్బిన్లు బహూకరణ

ప్రజాశక్తి - రావులపాలెం

ఆర్టిసికి ఈతకోట అవంతి ఫౌండేషన్ సోమవారం డస్ట్ బిన్లు బహూకరించింది. స్థానిక ఆర్టిసి బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం రూ.75 వేలు విలువచేసే 15 డస్ట్ బిన్లను ఫౌండేషన్ హెచ్ఆర్ మేనేజర్ ప్రసాద్ డిపో మేనేజర్ వైవివిఎన్. కుమార్కు అందజేశారు. ఈ సందర్భంగా అవంతి ఫౌండేషన్ ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎం.గురయ్యనాయుడు, అసిస్టెంట్ మేనేజర్ ఎం. అచ్యుతాంబ, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు : కాకినాడ

O.S.No. 21/2020

Between :

అంకాల సర్వే విజయకుమార్, వగైరా
...ప్లయిన్టిఫ్స్

మరియు

పట్టా సత్తిబాబు, వగైరా,
... డిఫెన్డెంట్స్

D4 - చింతల పర్నిక,
D/o. లేటు చిరంజీవి, స్టూడెంట్, డోర్.నెం. 2-58-3, శాంతినగర్, కాకినాడ

పైన తెలిపిన దావాలో మీరు 4వ డిఫెన్డెంట్ అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన దావా **ది.05-12-2025 సం॥రం** తేదీన వాయిదా అయ్యివున్నది, కావున పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 411/2019 A.C. No. 876/2012

Between:-
Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Venkata Reddy and another **...Judgement Debtors**

Notice to 2nd JDR

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
M.SRINIVASA RAO
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 413/2019 A.C. No. 854/2012

Between:-
Sriram Transport Finance CompanyLtd.Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Venkata Reddy and another **...Judgement Debtors**

Notice to 2nd JDR

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
M.SRINIVASA RAO
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 412/2019 A.C. No. 858/2012

Between:-
Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Veera Raghava Reddy and another **...Judgement Debtors**

Notice to 2nd JDR

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
M.SRINIVASA RAO
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

In the Honourable Court of Principal District Judge at Vizianagaram

E.P.No. 414/2019 A.C. No. 867/2012

Between:-
Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Satyanarayana Reddy and another **...Judgement Debtors**

Notice to 1st JDR

1. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 1st JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
M.SRINIVASA RAO
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

వేలం ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో

E.P. No. 112/2022 in O.S. No. 739/2020

Between:
నందికోళ్ల రాంబాబు ***...DHr***
AND
కోసూరి వెంకట సోభనాద్రిచార్యులు ***...JDr***

పై నెంబరు అమలు గ్రంధములో DHr కి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టు వారి యిస్తిహారు షరతులకు లోబడి **ది. 08-12-2025 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ నుండి వేలం కాబడును.** ఆసక్తి గలవారు పై కోర్టు వారి ఎదుట హాజరయి పాడుకొనవచ్చును. వివరముల కొరకు పై శ్రీ కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు

అయిటం నెం-1: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయతీ ఏరియా, కుయ్యేరు గ్రామం, 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు దక్షిణం వైపు భాగంకు హద్దులు.

తూర్పు: 33'-00 అడుగులు - నందికోళ్ల శ్రీను గారి తాలూకు యింటి గోడ. **పడమర:** 33'-00 అడుగులు - 2వ ప్రతి కొంత మేర, 3 అడుగుల రోడ్డు కొంత మేర. **ఉత్తరం:** 38'-00 అడుగులు - బి మార్కుగల గల యింటి వాటా. **దక్షిణం:** 38'-00 అడుగులు - వేణుగోపాలస్వామి గుడి గోడ.

సదరు హద్దులు మధ్యస్తమైన 139.33 చ॥గ॥ లేక 117.04 మీటర్లులో గల బంగ్లా యిల్లు, యావత్తు యాజిమెంటు హక్కులు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు వగైరాలతో...

అయిటం నెం-2: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయతి ఏరియా, కుయ్యేరు గ్రామం తాలూకు 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు పడమర వైపు భాగంకు హద్దులు.

తూర్పు: 13'-00 అడుగులు - బి మార్కు షేరు కొంత, 2వ ప్రతి తాలూకు డాబా యింటి పార్టు. **పడమర:** 13'-00 అడుగులు - పంచాయతి ఆర్సిసి సిమెంటు రోడ్డు. **ఉత్తరం:** 17'-00 అడుగులు - 3 అడుగుల జాయింటు దారి మార్గం. **దక్షిణం:** 17'-00 అడుగులు - కమ్యూనిటీ హాలు.

సదరు హద్దులు మధ్యస్తమైన 24.55 చ॥గ॥ లేక 20.62 మీటర్లు స్థలం, ఆర్సిసి డాబాలో భాగం, తలుపులు, ద్వార బంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు, యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

DHr Value: Rs. 10,00,000/-
Amin Value: Rs. 11,14,640/-
JDr Value: not given

ఆర్.ఎస్.కృష్ణారావు
పి.శ్రీనివాసరావు
కాకినాడ అడ్వకేట్లు, కాకినాడ
24-11-2025 సెల్:8008512207

CHANGE OF NAME

I, **RAYAPROLU NAGA LALITHA SIVA JYOTHI** (as per Aadhar Card) D/o Balaji Sastry Rayaprolu, resident of 15-2-10, Bapuji Nagar, Kovvur-534350, E.G.Dist, AP. have my Name incorrectly spelt as **NAGALALITHA SIVAJYOTHI** in my SSC / Intermediate mark sheet. The correct spelling of my name is **RAYAPROLU NAGA LALITHA SIVA JYOTHI** and should be considered so for all purposes and GAZETTE purpose.

పాస్పోర్టు పోయినది

నరాల వీర వెంకట కిరణ్కుమార్, S/o. కోటేశ్వరరావు, డో.నెం. 40-1-15, కమ్యూనిటీ హాలు దగ్గర, మంగళవారపుపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాకు విశాఖపట్నం పాస్పోర్టు కార్యాలయం అధికారులు 1) **ది.27-07-2007 తేదీన G2919050,** 2) **ది. 22-06-2012వ తేదీన K5113192** నెంబర్లు గల 2 పాస్పోర్టులు నేను బ్యాగ్లో పెట్టుకొని **ది. 01-11-2025వ తేదీన** రాజమండ్రి రైల్వేస్టేషన్ నుండి నా ఇంటికి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

నరాల వీర వెంకట కిరణ్కుమార్
సెల్: 9704179243

పాస్పోర్టు పోయినది

చాగల్లు మండలం, బ్రాహ్మణగూడెం గ్రామం, డో.నెం. 2-78, కాపురస్తురాలు, **బేతాల పుష్పలత భర్త: రాజు** అను నాయొక్క **పాస్పోర్టు నెం.T0936683** ది.20-11-2025వ తేదీన పాస్పోర్టును జిరాక్స్ తీయించుకొని వెళుచుండగా బ్రాహ్మణగూడెం సెంటర్లో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

బేతాల పుష్పలత భర్త: రాజు
ఫోన్: 9356137431

<u>ఓం నమో వెంకటేశాయ నమః</u>

దేవాదాయ ధర్మదాయ శాఖ

శ్రీ బాలబాలాజీ దేవస్థానం, అప్పనపల్లి

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

<u>ఆర్.సి. నెం.బి5/195/2025, తేది.24-11-2025</u>

టెండరు ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాలబాలాజీస్వామి వారి దేవస్థానము నందు ది. 30-12-2025 ముక్కోటి ఏకాదశి మరియు ది. 14-01-2026 భోగి పండుగ శ్రీ గోదాదేవి కళ్యాణం సందర్భముగా ది. 09-12-2025న ఈ క్రింది వాటికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరము	తేదీలు
1.	తాజా పువ్వులతో అలంకరణలు, విడిపువ్వులు, దండలు	30-12-25 మరియు 14-01-26
2.	లైటింగ్ & సౌండ్ సిస్టం	30-12-25 మరియు 14-01-26
3.	సాంస్కృతిక కార్యక్రమములు, నృత్య ప్రదర్శనలు, సాంప్రదాయ కళలు, వగైరాలు ఏర్పాటు చేయుటకు	30-12-25 మరియు 14-01-26
4.	ఫోటోస్ మరియు వీడియో తీయుటకు	30-12-25 మరియు 14-01-26
5.	దేవాలయ ప్రాంగణము నందు క్యూలైన్లు ఏర్పాటు చేయుటకు	30-12-25 మరియు 14-01-26

షరతులు: 1. సదరు సీల్డు టెండర్లు శ్రీయుత కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏ.పీ., అమరావతి, గొల్లపూడి వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి అనుమతించబడును. 2. సీల్డు టెండర్లలో పాల్గొనువారు ధరావత్తును కార్యనిర్వహణాధికారి, శ్రీ బాలబాలాజీ దేవస్థానం వారి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డి.డి. తీసి టెండరుతో జతపరచవలెను. లేదా నగదును టెండర్ల సమయమున చెల్లించవలెను. సీల్డు టెండర్లు దాఖలు చేయు ఆఖరు తేది.09-12-2025 మ॥ 12.00 గంటల లోపు టెండరు బాక్సు నందు వేయవలెను. 3. టెండరు షెడ్యూల్ ది. 25-11-2025 తేదీ ఉదయం 10.00 గంటల నుండి ది. 09-12-2025 ఉదయం 11.00 గంటల వరకు దేవస్థానం కార్యాలయం నందు రూ. 500/-లు చెల్లించి పొందవచ్చును. 4. సీల్డు టెండర్లు అదేరోజు అనగా 09-12-2025 మ॥ 01.00లకు దేవస్థానం కార్యాలయం నందు టెండరుదారుల సమక్షములో తెరువబడును. 5. ఇతర షరతులు మరియు వివరములు కార్యాలయం పని వేళల యందు ఫోన్ నెం.08862-239562, 9491000720, 9652323999 ద్వారా తెలుసుకొనవచ్చును.

అప్పనపల్లి, ది.24-11-2025

మొల్లేటి లక్ష్మీనారాయణ
(ఛైర్మన్ మరియు వంశపారంపర్య ధర్మకర్త)

యమ్.సత్యనారాయణరాజు
సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి